క్లుప్తంగా

'సీఎం గారు.. స్పందించండి'



పోస్టుకార్డులతో జర్నలిస్టులు

బొంరాస్‌పేట: టీజేయూ ఉమ్మడి బొంరాస్‌పేట మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులు పోస్టుకార్డుల ఉద్యమం నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఉద్యమంలో జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) విశేషంగా కృషి చేసిందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఎలాంటి పథకాలు ఇవ్వలేదన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఆరోగ్య, వైద్య కార్డులు అందజేయాలన్నారు. జర్నలిస్టు మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పోస్టుకార్డులు రాసి సీఎం కేసీఆర్‌కు పంపించారు. కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ సభ్యులు వెంకటయ్య, నర్సింలు, అంజిలయ్య, శ్రీశైలం, రాఘవేందర్‌యాదవ్, అంజిలప్ప పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



పంటను పరిశీలిస్తున్న ఏఈఓ

బొంరాస్‌పేట: ఆయిల్‌పామ్ సాగుపై వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు అవగాహన కల్పించారు. దుద్యాల మండలంలోని లగచర్ల, ఈర్లపల్లి గ్రామాల్లో గురువారం వ్యవసాయాధికారులు వర్షాలకు దెబ్బతినన పంటలను పరిశీలించారు. జిల్లాకు సబ్సిడీతో ఆయిల్‌పామ్ మంజూరైందన్నారు. దీనిని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఆయిల్‌పామ్ రైతులకు వ్యవసాయశాఖ అధికారులు తిప్పేస్వామి తదితరులు అవగాహన కల్పించారు.

రైతులు ఏఓను కలవాలి

వ్యవసాయ సంచాలకుడు రుద్రారెడ్డి



సాగు వివరాలు అందజేస్తున్న ఏఈఓ రజిత

పెద్దేముల్: మండలంలో పండ్ల తోటలు సాగు చేసే రైతులు 30 తేదీ వరకు మండల వ్యవసాయ అధికారులను కలవాలని తాండూరు వ్యవసాయ సంచాలకులు (ఏడీ) రుద్రారెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ రైతు వేదికను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో రైతుబీమా పథకం, ఆన్‌లైన్ ద్వారా పంటల సాగుకు సంబంధించిన వివరాలను పెద్దేముల్ ఏఈఓ రజితను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసే ప్రతి పంట పూర్తి వివరాలు ఉండాలన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రధాని కృషి



మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ శ్రేణులు

కుల్కచర్ల: రైతాంగ అభ్యున్నతికి మోదీ అత్యుత్తమైన మార్గాలను ఎంచుకుంటున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోరమండల్ ఫర్టిలైజర్ షాపులో ప్రధానమంత్రి కృషి సంవృద్ధి కేంద్రాల వర్చువల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతాంగానికి భారంగా నిలిచే ఎరువులపై కేంద్రం రూ. 2322 భారాన్ని భరిస్తూ రైతులకు రూ.260లకు ఎరువులను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రాజు



నియామక పత్రం అందుకుంటున్న రాజు

పరిగి: తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎర్రగడ్డపల్లి గ్రామానికి చెందిన రాజపురం రాజు మాస్టర్‌ను నియమిస్తూ తైక్వాండో అసోసియేషన్ నియామక పత్రం అందజేసింది. టీఏటీ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మారుతి, తెలంగాణ అసోసియేషన్ కోశాధికారి మహేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనకు ఇచ్చి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి క్రీడాకారులను ఒలంపిక్ స్థాయికి తీసుకెళ్లేలా తీర్చిదిద్దుతానన్నారు.



దౌల్తాబాద్ ప్రధాన రోడ్డు దుస్థితి



అనంతగిరి: వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



కొడంగల్ శివారులో నిండుగా ప్రవహిస్తున్న వాగు

ఉప్పొంగిన వాగులు.. వంకలు

జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల ఇళ్లు కూలిపోయాయి. ఇళ్లు, కాలనీల్లోకి వరద నీరు చేరి జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాగులు దాటకుండా పోలీసులు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కుల్కచర్ల: అలుగుపారుతున్న అంతారం పాటిమీదిచెరువు



తాండూరు రూరల్: సంగెంకలాన్ గ్రామం అంచు వరకు ప్రవహిస్తున్న వాగు



బంట్వారం: ఉధృతంగా పారుతున్న కంకణాలపల్లి వాగు



యాలాల: ఉప్పొంగి ప్రవహిస్తున్న కోకట్ కాగ్నానది



ధారూరు: నాగారం-మైలారం గ్రామాల మధ్య వంతెనపై ప్రవహిస్తున్న కాగ్నా ఉపనది



దోమ: బొంపల్లిలో వర్షానికి కూలిపోయిన ఇల్లు



బొంరాస్‌పేట: మండల కేంద్రంలో కూలిన ఇంటి పైకప్పు



బొంరాస్‌పేట: రాకపోకలకు ఇబ్బందిగా మారిన అలుగు

అధికారుల తీరుపై ఆగ్రహం

- కరెంటు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం
- ఇష్టానుసారంగా బెల్టుషాపుల నిర్వహణ
- సర్వసభ్య సమావేశంలో సభ్యుల మండిపాటు

నవాబుపేట: గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండటం లేదు.. సమస్యలపై అధికారులు స్పందించడం లేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కాలె భవాని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ.. ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకొని బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులుమామిడి, ముబారక్‌పూర్ గ్రామాలకు వారం రోజులు మాత్రమే బస్‌లు నడిపి మళ్లీ ఆపివేశారని వారు సభ దృష్టికి తెచ్చారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ సభ దృష్టికి తీసుకువచ్చారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణానికి సైతం ఎస్టిమేషన్ వేయించాలని ఎమ్మెల్యే యాదయ్య అధికారులను ఆదేశించినట్లు ఎంపీపీ తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జయమ్మ, ఏఎంసీ ,చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపీడీఓ సుమిత్రమ్మ, మాదవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, సర్పంచులు , ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న అధికారులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

పట్లూర్ పీహెచ్‌సీ డాక్టర్ నెహా

మర్పల్లి: సీజనల్ వ్యాధులపై విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పట్లూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి వై. నెహా సూచించారు. గురువారం మండలంలోని మర్పల్లి, సిరిపురం, పట్లూర్ గ్రామాల్లోని వసతి గృహాల విద్యార్థులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేశారు. జ్వరం, తలనొప్పి, కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు అందజేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెహా, సూపర్ వైజర్ అమరేవరీ మాట్లాడుతూ.. గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, నీళ్ల విరేచనాలు, అతిసార, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందని చెప్పారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, వసతి గృహాల(పరిసరాలు) శుభ్రంగా ఉండేలా వార్డెన్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షకాలంలో విద్యార్థులు నీటి కాచి వడపోసి తాగితే మంచిదన్నారు. అలాగే, దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అమరేశ్వరీ, పాఠశాల ప్రత్యేకాధికారి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.



మాట్లాడుతున్న నెహా, అమరేశ్వరీ

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు

ఆర్ఐ రాజిరెడ్డి



పెద్దేముల్: అలుగును పరిశీలిస్తున్న రాజిరెడ్డి

పెద్దేముల్: మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని పెద్దేముల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండంలోని మంబాపూర్, చైతన్యనగర్, కొండాపూర్ గ్రామాల్లో పర్యటించి కూలిన ఇండ్లను పరిశీలించారు. మంబాపూర్, పెద్దేముల్ చెరువు వద్దకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. అత్యవసర సమయంలో తప్ప ఎవ్వరూ బయటకు రావొద్దని తెలిపారు. పురాతన ఇళ్లల్లో ఎవ్వరూ ఉండొద్దన్నారు.గురువారం నాటికి మండలంలో సుమారు 30 ఇళ్లు కూలినట్లు రిపోర్టు వచ్చిందని తెలియచేశారు. చైతన్యనగర్ గ్రామంలో మూడు ఏళ్ల క్రితం నిర్మించిన ఇల్లు కూలి పోవడంతో ఆ కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని అధికారులను కోరారు.

రెండోసారి సభ వాయిదా

పెద్దేముల్: మండల సర్వసభ్య సమావేశం గురువారం రెండోసారి వాయిదా పడింది. గత నెల రోజుల క్రితం పూర్తిస్థాయిలో అధికారులు రాలేదని, నేడు ఎంపీటీసీ సభ్యుల ఫోరం లేదంటూ ఎంపీపీ అనురాధ, ఎంపీడీఓ లక్ష్మప్పలు సమావేశాన్ని వాయిదా వేశారు. 37 మంది సర్పంచ్‌ల్లో ఒక్క సర్పంచ్ కూడా హాజరు కాలేదు.12 మంది ఎంపీటీసీల్లో పెద్దేముల్, మంబాపూర్ ఎంపీటీసీలు అంబరయ్య, శ్రీనివాస్, ఎంపీపీ అనురాధ మాత్రమే హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాక ముందే పెద్దేముల్ ఎంపీటీసీ సభ్యుడు అంబరయ్య సంతకం చేసి వెళ్లిపోయారు. దీంతో అధికారులు సభను వాయిదా వేశారు. అధికారులు లేక, గతంలో ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమావేశానికి వెళ్లడం ఎందుకని పలు గ్రామాల సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు.



సభను వాయిదా వేస్తున్నట్లు చెబుతున్న ఎంపీపీ

పీఎం కిసాన్ కేంద్రాల్లో అన్ని సేవలు

బీజేపీ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి

దోమ: ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాల్లో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు నిర్దేశిత ధరలకు అందుబాటులో ఉంటాయని బీజేపీ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రుద్రా ఫర్టిలైజర్ దుకాణంలో పీఎం కిసాన్ సేవా కేంద్రాల ప్రారంభోత్సవంలో భాగంగా రైతులతో కలసి ప్రధానమంత్రి సందేశం ఫోన్‌లో వీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతులకు ఒకే చోట ఎరువులు, విత్తనాలు దొరికేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి దుకాణంలో రిటైల్ ధరలకు ఎరువులను విక్రయించేందుకు ప్రధానమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. మొదటిగా లక్ష 25 వేల షాపులను ప్రధాని నేడు ప్రారంభించనున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సీత్వ బాల్‌రాజ్, బీజేపీ మండల కార్యదర్శి మహేశ్ కుమార్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు భాస్కర్, దళిత శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

చిన్నచెరువులో పెద్ద చేప



మంబాపూర్ చెరువుల్లో పట్టుకున్న చేప

పెద్దేముల్: ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. గురువారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ పెద్ద చెరువులో సుమారు ఏడు కిలోల చేప అలుగు ఒడ్డుకు చేరడంతో మంబాపూర్ గ్రామస్తులు పట్టుకున్నారు. చిన్న చెరువులో పెద్ద చేపలు కనబడటంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. దీంతో అలుగుల వద్ద చేపలు బయటకు వెళ్లకుండా వలలు వేశారు. పెద్దే ముల్, కొండాపూర్, రుక్మాపూర్ చెరువుల్లోని చేపలు బయటకు వస్తుండడంతో ప్రజలు బారులు తీరుతున్నారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన

కొడంగల్: పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాన్ని డీసీసీ అధ్యక్షుడు రాంమోహన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కావడం లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఐదేళ్లు అవుతున్నా అమలు కావడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. ఇళ్లు త్వరగా పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని డీసీసీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాంమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల మాట్లాడారు. నియోజకవర్గంలో బూతు కమిటీల ఏర్పాటుపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల్లో బూతుస్థాయి నుంచి క్యాడర్‌ను పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, నాయకులు దాము, నయీం, ఆసీఫ్‌ఖాన్, నర్సింలు గౌడ్, వెంకట్రాములు గౌడ్, రఘువర్ధన్, తార్యానాయక్, శంకర్‌నాయక్, అరిగె ఓంప్రకాశ్ పాల్గొన్నారు.



ఇళ్లను పరిశీలిస్తున్న రాంమోహన్‌రెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఆర్డీఓ విజయకుమారి



పరిగి: లక్నాపూర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఆర్డీఓ

పరిగి: వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి సూచించారు. గురువారం మండలంలోని లక్నాపూర్ ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటకి రావద్దన్నారు. వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని చెప్పారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసులు సందర్శకులను రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, తహసీల్దార్ రాంబాబు, ఇరిగేషన్ ఏఈ రాఘవేందర్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కుల్కచర్ల: వర్షాలపై అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చౌడాపూర్ తహసీల్దార్ అశోక్ కుమార్, కుల్కచర్ల తహసీల్దార్ రమేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయాశాఖల అధికార సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలెవరూ వాగులు ,వంకల వైపు వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాజుద్దిన్, వ్యవసాయాధికారి వీరస్వామి, ఏఎస్ఐ సత్యశీలారెడ్డి, విద్యుత్తు అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్: మండలంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బుచ్చయ్య కోరారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్‌తో సమావేశం నిర్వహించారు. ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

వెంటనే స్పందించాలి

పెద్దేముల్: వర్షాల పట్ల అధికారులు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని పెద్దేముల్ తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు.గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీడీఓ, విద్యుత్, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

శిథిల ఇళ్లలో నివాసం ఉండొద్దు

ఎంపీడీఓ శైలజారెడ్డి

మోమిన్‌పేట: ఎడతెరిపిలేని వర్షాలకు శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉండొద్దని ఎంపీడీఓ శైలజారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె మండలంలోని కాస్లబాదు, రాల్లగుడుపల్లి, మోమిన్‌పేట గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన ఇళ్లు వార్షాలకు తడిసి కూలిపోతాయని చెప్పారు. వాగులు, వంకలు పొంగిపొర్లతుండటంతో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. కొన్ని పనులను వాయిదా వేసుకొవాలని ఆమె సూచించారు. నందివాగు ప్రాజెక్టు అలుగు పారుతుండటంతో కాస్లబాదుకు వెళ్లే రహదారిని మూసేశారు. వర్షాలు తగ్గే వరకు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎంపీఓ యాదగిరి, సర్పంచ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి నర్సింలు తదితరులు ఉన్నారు.



శిథిలావస్థకు చేరిన ఇంటి యాజమానితో మాట్లాడుతున్న ఎంపీడీఓ శైలజారెడ్డి